ప్రజాశక్తి

శుక్రవారం 10 మార్చి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ఉద్యోగులు, ఉపాధ్యాయులపై

ప్రభుత్వ వేధింపులు ఆపాలి

సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఉద్యోగులు, ఉపాధ్యాయులపై ప్రభుత్వ వేధింపులు ఆపాలని, ఉద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సాగర్ హోటల్ సెంటర్‌లో నిరసన తెలిపారు. కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులపై వేధింపులకు పాల్పడుతోందన్నారు. ప్రభుత్వం అనేక సార్లు ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అందుకనే ఉద్యోగులు ఈ నెల 9, 10 తేదీలలో ప్రభుత్వానికి తెలుపుతున్న నిరసనకు తాము మద్దతు తెలుపుతున్నామని చెప్పారు. అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు కాలేదని విమర్శించారు. సిపిఎస్ రద్దు చేయాలని అడిగిన ఉద్యోగులపై కేసులు, నిర్బంధాలు ప్రయోగించడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతూ, అధికార దుర్వినియోగం చేస్తోందన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో అధికార పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రభుత్వ అక్రమాలు అరికట్టాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ▶ 2లో

ఓటర్లకు నోట్ల పంపిణీ.!

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్నడూ లేని సంస్కృతి
- గెలుపు కోసం రాజకీయ పార్టీల అభ్యర్థుల నిర్వాకం
- అక్రమాల్లో ప్రైవేటు విద్యాసంస్థల యజమానులే కీలకపాత్ర

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాజకీయ పార్టీలు మేధావి వర్గాలనూ కలుషితం చేసేందుకు వెనుకాడటం లేదు. కొందరి ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లకు నోట్లు పంపిణీ చేస్తున్నారు. వాస్తవానికి ఓటర్లు డబ్బులు కావాలని అభ్యర్థులను గానీ, రాజకీయ పార్టీలను గానీ కోరలేదు. గెలుపు కోసం సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు పంచినట్లే ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పార్టీలు పంపిణీ చేయాలని నిర్ణయించాయి. ఈ విషయంలో పాలకపక్షం ముందుంది. ప్రతిపక్షం నుంచీ పంపిణీ చేస్తున్నట్లు చెబుతున్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఓటర్లుగా ఉన్న ప్రైవేటు పాఠశాలల టీచర్లకు ప్రస్తుతం ఇస్తున్నారు. ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున పంపిణీ చేస్తున్నారు. జాబితాలను తీసుకొని ఓటర్లను గుర్తించి ఇస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల జోలికి వెళ్లడం లేదు. ఎందుకంటే ఇప్పటికే ప్రభుత్వంపై అనేక డిమాండ్ల సాధన కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. వీరిని కూడా ప్రభుత్వం చీల్చి విడగొట్టి ఐక్యత లేకుండా చేసేందుకు పావులు కదుపుతోంది. అయితే ఎక్కడా ఉపాధ్యాయులు దారి తప్పకుండా ఉన్నారు. ఎన్ని ఒత్తిళ్లు చేసినా గట్టిగానే ఉన్నారు. ఏ మార్గం లేకనే దొంగ ఓట్లు చేర్చుకున్నారు. కొందరి అడ్రసులు ఇప్పటికీ దొరకడం లేదు. అనేక చోట్ల భారీగానే బోగస్ ఓట్లు చేర్పించారు. ప్రైవేటు ఉపాధ్యాయుల పేరుతోనే ఈ తరహా అక్రమాలు జరిగాయి. ఇందుకు ప్రైవేటు విద్యాసంస్థల యజమానులే కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల ప్రయోజనాలు పొందేందుకు ఇప్పుడు విద్యాసంస్థల యజమానులే అక్రమాలకు కీలకపాత్ర పోషిస్తున్నారు. బోగస్ ఓట్లు చేర్పించే దశ నుంచి వారి సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు డబ్బులు పంచే వరకూ వీరే అన్ని వ్యవహారాలూ చూసుకుంటున్నారు. వాస్తవానికి కరోనాలోనూ ప్రైవేటు పాఠశాలలు టీచర్లకు వేతనాలు ఇవ్వలేదు. వారి కోసం రూ.1000 కోట్ల నిధి ఏర్పాటు చేయాలని, వారిని ఆదుకోవాలని పిడిఎఫ్ కోరింది. అయితే యజమానులు వేతనాలే ఇవ్వలేదు. ఉపాధ్యాయులకు పిఎఫ్‌లు, ఇతర సౌకర్యాలు ఏమీ ఇవ్వలేదు. తక్కువ వేతనాలకే పని చేయించుకుంటూ అనేక రకాలుగా వేధింపులకూ పాల్పడుతుంటారు. అందుకే ప్రైవేటు టీచర్లు నిత్యం సంస్థలు మారుతూ ఉంటారు. ఇప్పుడు వారి ఓట్లు అవసరం రావడంతో వారి పట్ల విపరీతమైన ప్రేమ చూపుతున్నారు. అయినా ఓటు వేస్తారనే నమ్మకం లేదు. అందుకే వారికి డబ్బులు పంచుతున్నారు. ఇప్పుడు గట్టిగా అడిగే అవకాశం ఉంటుందనే ఆలోచనలో ఉన్నారు. వాస్తవానికి ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల అసోషియేషన్ కూడా పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ప్రకటించింది. ఏదేమైనా ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఎన్నడూ లేని సంస్కృతికి తెరలేపారు. అన్ని రకాల అక్రమ వ్యవహారాలకు దిగుతున్నారు. గెలుపే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ప్రజల తరపున మాట్లాడే ఎమ్మెల్సీలు ఉండరాదనే భావనే కనిపిస్తోంది. వాస్తవానికి రాజకీయ పార్టీల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రస్తుతం ఉద్యోగులు చేస్తున్న పోరాటాలకు ఏమి సమాధానం చెబుతారో చూడాలి. వారి డిమాండ్లపై వారి వైఖరి ఏమీ లేదు. ప్రభుత్వం ఏమి చెబితే దాన్ని ఆచరించడమే వీరి పనిగా ఉంటుంది. అదే పిడిఎఫ్ తరపున ఉన్న ఎమ్మెల్సీలు ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారు. అన్ని వర్గాలకు అండగా ఉన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయడంలోనూ, ఉద్యమాలను ముందుకు తీసుకుపోవడంలోనూ కీలకపాత్ర పోషించారు. అందుకే రాజకీయపార్టీలకు ఇబ్బందిగా ▶ 2లో

ఆర్టీసీ ఉద్యోగులకు

పిఆర్‌సి అరియర్లు చెల్లించాలి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఆర్టీసి ఉద్యోగులకు పిఆర్‌సి అరియర్లు చెల్లించాలని పిడిఎఫ్ శాసన మండలి పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసుకున్న తరువాత వారికి ఆనందం కంటే ఆక్రోశమే మిగిలిందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు 2017 నుంచి పిఆర్‌సి అరియర్లు రావాలని, 2020 విలీనం తరువాత వాటిని చెల్లిస్తామని చెప్పారని, అయినా నేటికి అతీగతి లేదని తెలిపారు. కార్పొరేషన్‌లో ఉన్నప్పుడు ఇస్తున్న అన్నీ అలవెన్స్‌లకు మంగళం పాడారని తెలిపారు. ప్రస్తుతం బోనస్ లేదని, ఎన్ క్యాష్‌మెంట్ ఆఫ్ ఎర్నడ్ లీవ్ లేదని, డే ఔట్, నైట్ ఔట్, రెస్ట్‌రూం, ఓవర్ టైం అలవెన్స్, ఆఖరికి యూనిఫాం కూడా ఇవ్వడం లేదని వివరించారు. గతంలో ఆర్టీసి కార్మికులకు ఏ జబ్బు చేసినా ఆసుపత్రికి వెళితే కార్పొరేషన్ మొత్తం మెడికల్ బిల్లు చెల్లించేదని తెలిపారు. ఇప్పుడు ఈహెచ్‌ఎస్ కార్డులు ఇచ్చారని, దానిని ఆసుపత్రులు పరిగణలోకి తీసుకోవడం లేదని తెలిపారు. ప్రభుత్వంలో విలీనం అయితే పెన్షన్ వస్తుందని కార్మికులు ఆశపడ్డారని, అందరిని సిపిఎస్‌లోకి తీసుకు వచ్చారని, ఆర్టీసి ఉద్యోగులు సిపిఎస్‌కు కట్టిన డబ్బులు సిపిఎస్ ఖాతాలో జమ ▶ 2లో

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో

పెద్దఎత్తున బోగస్ ఓట్లు

దొంగ ఓట్లను తొలగించాలని కలెక్టర్‌కు వామపక్షాల వినతి

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న వామపక్ష నేతలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

శాసనమండలి ఎన్నికల పట్టభద్రుల ఓట్ల జాబితాలో భారీ ఎత్తున బోగస్ ఓట్లు కనిపిస్తున్నాయి. ఇతర ప్రాంతాల వారికి చెందిన ఓట్లు చీరాల, పర్చూరు, అద్దంకి నియోజక వర్గాల పరిధిలో ఓటర్ల జాబితాలో ప్రత్యక్షమయ్యాయి. స్థానికులు కాని వారి ఓట్లు అధిక సంఖ్యలో చేర్పిం చినట్లు తెలుస్తోంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఇక్కడి ఓటర్ల జాబితాలో గుంటూరు, నర్సరావుపేట, బాపట్ల, నాగాయలంక, రేపల్లె తదితర ప్రాంతాల వారికి చెందిన ఓట్లు గణనీయంగా ఉన్న నేపథ్యంలో అధికార పార్టీకి చెందినవారు పెద్దఎత్తున దొంగ ఓట్లు చేర్పించినట్లు సమాచారం. చీరాల పట్టణంలోని 93 పోలింగ్ బూత్‌లకు చెందిన ఓటర్ల జాబితాలో 78 సీరియల్‌లో నాగాయ లంకకు చెందిన మిరియాల నవ్య పేరు ఉంది. నల్లమోతు వారిపాలెంకు చెందిన వారి ఓట్లు 5 ఉన్నాయి. 86 సీరియల్‌లో పెనుమర్రుకు చెందిన వివేకవర్ధన్ పేరు ఉంది. 98లో రేపల్లెకు చెందిన బుజ్జిబాబు పేరు ఉంది. 236లో నర్సరావుపేటకు చెందిన షేక్ శ్రీను భాషా పేరు ఉంది. 244లో బాపట్లకు చెందిన అతుల్ రత్నాకర్ పేరు ఉంది. 94 బూత్ 46లో బాపట్లకు చెందిన మమత పేరు, 104లో కర్లపాలెం బ్రహయ్య, 124లో గుంటూరుకు చెందిన శ్రీ కళ్యాణి పేరు ఉంది. ఇలా బూత్‌ల వారీగా పరిశీలిస్తే ఒక్కొక్క ▶ 2లో

నూతన ప్రారంభోత్సవ ఆహ్వానము.

కీర్తి మెడికల్ స్టోర్స్
ప్రైవేట్ లిమిటెడ్.

ట్రంకు రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఎదురుగా, టంగుటూరు, ప్రకాశం జిల్లా.

తేదీ: 10-03-2023, శుక్రవారం. ఉదయం గం.9-00 ని.ల నుండి గం .10:30 ని.ల లోపల.

జ్యోతి ప్రజ్వలన
డా. దీప గారు.
రమేష్ సంఘమిత్ర హాస్పిటల్, ఒంగోలు.
డా. సెంధిల్ కుమార్ గారు.
రమేష్ సంఘమిత్ర హాస్పిటల్, ఒంగోలు.

మందుల విభాగం ప్రారంభకులు:
డా. ముక్కు కవిత గారు.
జనని గ్యాస్ట్రో ఎంట్రాలజీ హాస్పిటల్, గుంటూరు.

క్యాష్ కౌంటర్ ప్రారంభకులు:
డా. డి.వి.కృష్ణారావు గారు.
మాధురి నర్సింగ్ హోమ్, టంగుటూరు.

ముఖ్య అతిథులు:
డా. బి.అశోక్ కుమార్ గారు.
శివరామిరెడ్డి హాస్పిటల్, సింగరాయకొండ.
డా. మాదాసి వెంకయ్య గారు.
ప్రజా వైద్యశాల, ఉలవపాడు.

బేబీ కేర్ విభాగం ప్రారంభకులు :
డా. ఎం.రంగనాథ్‌బాబు గారు.
శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, టంగుటూరు.
డా. కె.సునీత గారు.
శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, టంగుటూరు.

మొదటి కొనుగోలు దారులు :
శ్రీ గునుపాటి పెద పెంచలరెడ్డి గారు.
చార్టెడ్ ఇంజనీర్, ఒంగోలు.

- ఖాతాదారుల సౌకర్యార్థం 24x7 సేవలు అందించడం మా ప్రత్యేకత
- బేబీ కేర్ ప్రొడక్ట్స్ పై 10 శాతం వరకు డిస్కౌంట్ కలదు
- మెడిసిన్స్ పై అప్ టు 20 శాతం వరకు డిస్కౌంట్ కలదు
- ఉచిత డోర్ డెలివరీ సౌకర్యం కలదు

ఆహ్వానించువారు : ఎల్.తిరుపతి రెడ్డి, ఎల్.వెంకటేశ్వర రెడ్డి

ఓటర్లకు నోట్ల పంపిణీ.!

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నందునే పిడిఎఫ్ అభ్యర్థులపై వైసిపి, తెలుగుదేశం నుంచి అభ్యర్థులను పోటీలో దింపారు. రాజకీయ పార్టీలు ఎన్ని రకాలుగా వ్యవహారాలు నడిపినా ఓటర్లు మాత్రం పిడిఎఫ్ అభ్యర్థుల వైపే మొగ్గు చూపుతున్నారు.

పామూరులో జోరుగా పంపిణీ!

పామూరు పట్టణంలో ఒక ప్రైవేటు విద్యాసంస్థ ద్వారా ఉపాధ్యాయ ఓటర్లకు అధికారపార్టీ నేతలు డబ్బులు పంపిణీ చేస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. నెల్లూరు రోడ్డుకు పడమర వైపు ఉన్న ప్రైవేటు విద్యాసంస్థ ప్రిన్సిపల్ ద్వారా డబ్బులు, గిఫ్టులు ఇచ్చేందుకు ఫోన్లు చేస్తున్నట్లు పట్టణంలో చర్చించుకుంటున్నారు.

ప్రభుత్వ వేధింపులు ఆపాలి

(మొదటిపేజీ తరువాయి)

ఒక్క డిఎస్సీ కూడా వేయలేదన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాన్ని ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్, నగర కమిటి సభ్యులు ఎస్‌డి హుస్సేన్, అత్తింటి శ్రీనివాసులు, మహేష్, శ్రీరామ శ్రీనివాసరావు, దారా వెంకటేశ్వర్లు, ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మీ, సిపిఐ జిల్లా నాయకులు ఎస్‌డి సర్దార్, నగర నాయకులు ఎం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు పిఆర్‌సి అరియర్లు చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

కావడం లేదని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్టీసి ఉద్యోగులకు పిడిఎఫ్ తరపున పూర్తి స్థాయి సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసి ఉద్యోగులు, వారి కుటుంబాల్లోని గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

రక్షణ కల్పించాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-బాపట్ల

సముద్రంలో చేపల వేట అనంతరం పడవలను నిలుపుకునేందుకు తీరంలో కేటాయించిన స్థలంలో తమను బలవంతంగా ఖాళీ చేయించి ఓ ప్రజా ప్రతినిధి కబ్జా చేయాలని తమపై దాడులకు తెగబడున్నట్లు మండల పరిధిలోని అడవి గ్రామపంచాయతీ కపానగర్ మత్స్యకారులు జిల్లా కలెక్టరు విజయకృష్ణన్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ 30 సంవ్సతరాలకు పూర్వమే చిలకలూరిపేటకు చెందిన ఎఎంజి సంస్థ ప్రతినిధి జాన్ డేవిడ్ తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మించినట్లు తెలిపారు. రోడ్లు వేయించి బోట్లు, వలలు అందజేసినట్లు తెలిపారు. షెల్టర్లు, ఐస్ ఫ్యాక్టరీ, బోటు మరమ్మతుల షెడ్లను నిర్మించి తమ గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఆయన మరణానంతరం ఇప్పుడు సంస్థ అప్పుల్లో ఉందంటూ ఎఎంజి సంస్థకు చెందిన అవసరాల కోసం తమకు కేటాయించిన స్థలాలను అమ్ముకున్నట్లు తెలిపారు. దీంతో తమకు పడవలు నిలుపుకునే సౌకర్యం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థలాన్ని కొన్నవారు అందులోని షెల్టర్లు కూల్చివేసి రిసార్ట్స్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. కడలిని నమ్ముకుని జీవిస్తున్న తమను తరిమేయాలని పన్నాగాలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహిళలు

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

మండల పరిధిలోని ఎం. వేములపాడు గ్రామంలో షిరిడీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మాజీ ఎమెల్యే బిఎన్. విజయ్ కుమార్, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, టిడిపి పార్లమెంట్ కార్యదర్శి తనీరు శ్రీనివాసరావు, ఎస్‌సి సెల్ ప్రధానకార్యదర్శి రంపతోటి అంకారావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు, శీలం రామారావు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవీలత, మారెళ్ళ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు అమలు చేయాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకూ ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని ఎస్‌పి మల్లికగర్గ్ అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్ కల్యాణమండపంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గార్డును నియమించి అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఓటింగ్ జరిగే ప్రదేశాలలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా ప్రజలకు సూచనలు చేస్తూ పెట్రోలింగ్ చేయాలన్నారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీ ఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎఎస్‌పిలు కె.నాగేశ్వరరావు (అడ్మిన్), ఎన్‌వి.శ్రీధరరావు(క్రైం), అశోక్‌బాబు (డిఎస్‌బి), డిఎస్‌పి బి.మరియదాసు పాల్గొన్నారు.

ట్రయల్‌మానిటరింగ్ సిస్టమ్ ద్వారా మంచి ఫలితాలు

గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్కారా మంచి ఫలితాలు సాధిస్తూ కేసుల్లో శిక్షల శాతం పెంచేలా కృషి చేస్తున్నట్లు ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. ఉద్యోగ నిర్వహణలో అత్యంత ప్రతిభ కనపరచిన అధికారులను సిబ్బందిని గురువారం ఎస్‌పి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ వివిధ నేరాలలో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి చోరీ నొత్తును రికవరీ చేపసినట్లు తెలిపారు. కోర్టు విధులు సమర్ధవంతంగా నిర్వహించి రెండు నెలల్లో వివిధ కేసుల్లో శిక్షలు పడేలా చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఎస్‌పి ప్రశంశాపత్రాలు అందజేశారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE:KADAPA

I.A. No. 248/2022

O.S.No. 446/2022

Singamreddy Sujatha, W/o Ponnapureddy Chandra Sekhar Reddy, D/o Singamreddy Rama Krishna Reddy, Hindu, aged about 56 years, Housewife, resident of D.No. 11/397-44, K.V.R.Colony, Mydukur Town & Mandal, Kadapa Distrcit. **...Petitioner**

Vs

Singamreddy Karunakar Reddy, S/o Late Singam reddy Rama Krsihna Reddy, Hindu, Business, resident of Near Saibaba Temple, Markapuram Village & Mandal, Prakasam District.

...Respondent No.3

NOTICE

పై కేసు నెంబర్‌లోని పిటీషనర్ మీ మీద షెడ్యూల్ దావా ఆస్థి నీ బాగా పరిష్కారం కొరకుగాను పై దావాను దాఖలు చేస్తూ రెస్పాండెంట్స్ నెం.1to 4ల నుండి రెస్పాండెంట్ నెం.5కు షెడ్యూల్ దాఖలా ఆస్తిని బదిలీ చేయకూడదని I.A.No. 248/2022 అనే ఇంజక్షన్ పిటిషన్‌ను దాఖలు చేసినందున మీ హాజరు గాను 15.03.2023న పై కోర్ట్ నందు వాయిదా వున్నది. ఆ తేదిన ఉదయం 10.30 గంటలకు మీరు ఖుద్దునగాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై కోర్టువారితో ఆక్షేపణలు ఉన్నయెడల మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.

వాయిదా తేది: 15.03.2023

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

T.C.KHADARAIAH,
Advocate, Kadapa.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలోపెద్ద ఎత్తున బోగస్ ఓట్లు

(మొదటిపేజీ తరువాయి)

బూత్‌లో 150 నుంచి 200 వరకు బోగస్ ఓట్లు కనిపిస్తున్నాయి. ఈ మేరకు గురువారం కలెక్టర్ విజయకృష్ణన్ నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు శింగరకొండ కలెక్టర్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. శాసనమండలి ఎన్నికలలో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బయటి ప్రాంతాల వారిని ఓటర్లుగా చేర్చారని, వీటిని తొలగించాలని కోరారు. పర్చూరు, మార్టూరుల్లో అధికార పార్టీ వారు ఓట్లు కొనుగోలు చేస్తున్నారని, ఓటర్లపై ఒత్తిడి తెస్తున్నారని వీటిని అడ్డుకోవాలని కోరారు. బాపట్ల జిల్లా పరిధిలోని మండలాల్లో జరుగుతున్న శాసనమండలి ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

సర్పంచి ఫొటో లేకుండా ఫ్లెక్సీ

వైసిపిలో భగ్గుమన్న విభేదాలు

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

గడప గడకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక నాయకుల మధ్య ఉన్న భేదాభిప్రాయాలు తేట తెల్లం అవుతున్నాయి. ఛందోలు పరిధిలోని నది ముళ్ళయా పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ అందుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ ఫ్లెక్సీలో గ్రామ సర్పంచి గౌరిదేవి విజయ కుమారి ,మండల ఉపాధ్యక్షులు రామరాజు, కపానందం ఫొటోలు లేక పోవడం తీవ్ర చర్చకు దారి తీసింది. వైసిపిలో గ్రూపులు ఉన్నట్లు గుసగుసలు విన బడు తున్నాయి. ఈ తరుణంలో అందరిని ఒక్క తాటిపైకి తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే కోనా రఘుపతి చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ప్రొటోకాల్ పాటించకుండా ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంపై పెద్దఎత్తున చర్చ సాగుతోంది. తన భార్య ఫొటో లేకపోవటం తో వైసిపి నాయకుడు మునీర్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నాడు.

సర్పంచి ఫొటోలేని ఫ్లెక్సీ ఇదే

CHANGE OF NAME

I, **PALLAPOLU KEERTHY REDDY**, D/o. **PALLAPOLU VENUGOPAL REDDY** (Old Name), R/o. 7-317/1, Sambasiva Nagar, Padma Towers, NH-5, Ongole, Prakasam District, A.P., I have changed my name to **PALLAPOLU KEERTHI REDDY** D/o. **PALLAPOLU VENUGOPAL REDDY** **(New name)**, Hence forth i will be known as **PALLAPOLU KEERTHI REDDY** will be applicable for all purposes

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE:KADAPA

O.S.No. 446/2022

Singamreddy Sujatha, W/o Ponnapureddy Chandra Sekhar Reddy, D/o Singamreddy Rama Krishna Reddy, Hindu, aged about 56 years, Housewife, resident of D.No. 11/397-44, K.V.R.Colony, Mydukur Town & Mandal, Kadapa Distrcit. **...Plaintiff**

Vs

Singamreddy Karunakar Reddy, S/o Late Singam reddy Rama Krsihna Reddy, Hindu, Business, resident of Near Saibaba Temple, Markapuram Village & Mandal, Prakasam District.

...Defendant No.3

SUMMONS

పై నెంబరులోని వాది మీ మీద షెడ్యూల్ దావా ఆస్థి నీ బాగా పరిష్కారం కొరకుగాను పై దావాను దాఖలు చేసినందున ఇందువిషయమై మీ హాజరు గాను 15-03-2023న పై కోర్ట్ నందు వాయిదా వున్నది. ఆ తేదిన ఉదయం 10.30 గంటలకు మీరు ఖుద్దునగాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై కోర్టువారితో ఆక్షేపణలు ఉన్న యెడల మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.

వాయిదా తేది: 15.03.2023

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

T.C.KHADARAIAH,
Advocate, Kadapa.

దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం
జె.పుల్లలచెరువు గ్రామము, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా .

సీల్డ్ టెండర్ ప్రకటన

ప్రకాశంజిల్లా, రాచర్ల మండలం, జె.పుల్లలచెరువు గ్రామ సమీపంలో వేంచేసియున్న శ్రీ నెమిలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం నందు తేదీ 6-4-2023 నుండి 8-4-2023 వరకు జరుగు స్వామి వారి బ్రహ్మోత్సవములలో క్రింద తెలిపిన వివరముల ప్రకారము సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. తేదీ 20-3-2023 సోమవారం ఉదయము 11 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో దేవస్థానం కార్యాలయము నందు టేండర్లు స్వీకరించి,అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు తెరువబడును. టెండర్ల లో పాల్గొనువారు ప్రథమ ధరావత్తు చెల్లించి ఆయా ఐటమ్ చూపబడిన టెండర్ ఫారములు/ కొటేషన్ నింపి సీల్డ్ కవర్లో ఉంచి ఏ టెండర్ వేయిచున్నారో కవర్ పై టెండర్ పేరు రాసి బాక్స్ లో వేయవలయును.

వ.నెం	టెండర్ వివరములు	కాల పరిమితి	ధరావత్తు
1	షామియానాలు ,గుడ్డ పందిర్లు స్టేజి బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేయుట	06-04-2023 నుండి 08-04-2023	రూ.10,000/-
2 .	ఎలక్ట్రికల్ డెకరేషన్ ఏర్పాటు చేయుట	06-04-2023 నుండి 08-04-2023	రూ.10,000/-3
ట్రాక్టర్	తో మట్టి తోలుట,డోజర్‌తో లెవెలింగ్ చేయుట, 06-04 జెసిబి తో చిల్ల చెట్లు తొలగించుట.	-2023 నుండి 08-04-2023 రూ.2,000/-	
4	బ్రహ్మోత్సవములలో యాజ్ఞీకం. అలంకారం చేయుట, వంటలు చేయుట	06-04-2023 నుండి 08-04-2023	రూ.2,000/-
5	పూలు ,పూలదండలు సప్లై చేయుట .	06-04-2023 నుండి 08-04-2023	రూ.2,000/-
6	మినిరల్ వాటర్ సప్లై చేయుట. (వాహనముతో కలిపి)	06-04-2023 నుండి 08-04-2023	రూ.2,000/-
7	వాడుక వాటర్ పైప్ లైన్ల మెటీరియల్ కొనుగోలు, ఏర్పాటు ,లేబర్ చార్జీలతో కలిపి .	06-04-2023 నుండి 08-04-2023	రూ.2,000/-
8	ఫ్రీ సర్వీస్ ఆటోలు ఏర్పాటు చేయుట .	06-04-2023 నుండి 08-04-2023	రూ.2,000/-
9	ఉచిత ప్రసాదం మరియు తయారీ.		
10	తెప్పోత్సవమునకు తెప్ప తయారీ	06-04-2023 నుండి 08-04-2023	రూ.2,000/-
11	వివిధ ఐటములకు సున్నం వేయుట లేబర్ చార్జీలతో కలిపి.	06-04-2023 నుండి 08-04-2023	రూ.2,000/-
12	ఎన్.ఎమ్.ఆర్ అండ్ శానిటేషన్ సిబ్బంది ఏర్పాటు చేయుట	06-04-2023 నుండి 08-04-2023	రూ.2,000/-
13	ఫ్లెక్సీలు ఏర్పాటు చేయుట.	6-04-2023 నుండి 08-04-2023	రూ.2,000/-

షరతులు : ఇతర వివరముల కొరకు, షరతుల కొరకు కార్యాలయము పనివేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును. ఒక్కొక్క ఐటమునకు ఒక టెండర్ ఫారం మాత్రమే వేయవలయును .

కన్నసాని చిన్నఓబులేసు, చైర్మన్
మరియు ధర్మకర్తల మండలి

ఈదుల చెన్నకేశవరెడ్డి,
కార్యనిర్వహణాధికారి.

పొగాకు బ్యారెన్లు దగ్ధం

రూ.18 లక్షల ఆస్తినష్టం

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

అగ్నిప్రమాదంలో మూడు పొగాకు బ్యారెన్లు దగ్ధం కావడంతో సుమారు రూ.18 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లింది. ఈ ఘటన నాగులు ప్పలపాడు మండలం మాచవరం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... మాచవరం గ్రామానికి చెందిన దండా అంజిరెడ్డి, వాకా అంజిరెడ్డి, వాకా శ్రీనివాస రెడ్డి, ఇనగంటి వెంకటేశ్వరరెడ్డికి చెందిన మూడు బ్యారెన్లు వరుసగా ఉన్నాయి. మధ్య బ్యారెన్ క్యూరింగ్‌లో ఉంది. కర్ర మొద్దుగొట్టం పై పడడంతో మంటలు చెలరేగాయి. దీంతో ఇరుప్రక్కల ఉన్న రెండు బ్యారెన్లను మంటలు

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక అధికారులు

వ్యాపించాయి. దీంతో సుమారు రూ.18 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ఒంగోలు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే బ్యారెన్లలోని పొగాకు, సామగ్రి కాలిపోయింది.

పొన్నలూరులో..

పొన్నలూరు : మండల పరిధిలోని పెదవెంకన్నపాలెం గ్రామంలో గురువారం ఓ పొగాకు బ్యారన్ దగ్ధమైంది. అందిన వివరాల ప్రకారం... పెదవెంకన్నపాలెం గ్రామానికి చెందిన పొన్నగంటి మహేష్‌కు చెందిన పొగాకు బ్యారన్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. అగ్ని ప్రమాదంలో సుమారు రూ.10 లక్షలు ఆస్తి నష్టం నష్టం వాటిలినట్లు బాధిత రైతు తెలిపాడు.

చిన్నారిని ఆశీర్వదిస్తున్న మద్దిశెట్టి రవీంద్ర

చిన్నారికి మద్దిశెట్టి ఆశీర్వాదం

ప్రజాశక్తి-దర్శి

తాళ్ళూరు పంచాయతీ పరిధిలోని బొట్లపాలెం గ్రామంలో వైసిపి నాయకులు కోట శ్రీనివాసరెడ్డి కుమార్తె ఓణీల ఫంక్షన్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇన్‌ఛార్జి మద్దిశెట్టి రవీంద్ర పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, రాష్ట్ర డైరెక్టరు అంజలీ ప్రసాద్‌రెడ్డి, వైస్‌ఎంపిపి ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, దర్శి కౌన్సిలర్ విసిరెడ్డి, సర్పంచులు వలి, శ్రీకాంత్‌రెడ్డి, గుంటిగంగమ్మ దేవస్థానం చైర్మన్ కటకం శ్రీనివాసరావు పాల్గొన్నారు. శివరామపురం గ్రామానికి వైసిపి నాయకులు నిశకం హనుమంతరావు తల్లి సుబ్బులు మృతి చెందడంతో ఆమె మృతదేహాన్ని మద్దిశెట్టి రవీంద్ర సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పుస్తకాలు అందజేస్తున్న సృజన సాహితీ సంస్థ సభ్యులు

పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి- అద్దంకి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు సజన సాహితీ సంస్థ ఆధ్వర్యంలో శతాధిక పుస్తకాలను గురువారం బహూకరించారు. మంచి పుస్తకం విద్యార్థికి మంచి నేస్తం 108 పుస్తకాలు అందజేశారు. తెలుగు సాహిత్యం, దేశ నాయకుల జీవిత చరిత్ర, విజ్ఞాన గ్రంథాలు లాంటి పుస్తకాలు బహూకరించారు. ఈ సందర్భంగా సృజన సాహితీ సంస్థ అధ్యక్షుడు గాడేపల్లి దివాకర్ దత్ మాట్లాడుతూ సజన సాహితీ సంస్థ ద్వారా సాహిత్యం, కవిత్వాన్ని ప్రజలు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు తెలుగు భాష పట్ల ఆసక్తిని కలిగించే మంచి పుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కుమార సూరి, షేక్ మహమ్మద్ రఫీ, మహమ్మద్ అంజాద్ బాషా పుస్తకాల యొక్క గొప్పదనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇన్‌ఛార్జి ఎంఇఒ రాఘవరావు, పేరెంట్స్ కమిటీ చెర్మన్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి , విశాలాక్షి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

కార్పెంటర్ దుకాణాల్లో అగ్ని ప్రమాదం

రూ.60 లక్షల ఆస్తినష్టం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని గార్లపేటరోడ్డులో దొరువుకు వెళ్లేదారిలోని మూడు కార్పెంటర్ దుకాణాల్లో గురువారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్రం అధికారి ఆర్. రామకృష్ణ తన సిబ్బందితో కలసి ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. వై. వేణు,రాంప్రసాద్,జి.విశ్వాచారికి చెందిన కార్పెంటర్ దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.9లక్షల నష్టం వాటినట్లు బాధితులు తెలిపారు. అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి,

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక అధికారులు

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, టిడిపి నాయకులు ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి- మద్దిపాడు

గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని మద్దిపాడు పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ డి. మానస తెలిపారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకంలో భాగంగా గర్భిణులకు గురువారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, హిమోగ్లోబిన్, రక్త నమూనా, గర్భంలోని శిశువు కదలిక తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భిణులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది నిత్యం గర్భిణుల ఆర్యోగ పరిస్థితుల గురించి తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి గర్భిణులకు అందజేయాలన్నారు. అనంతరం హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న గర్భిణులు మందులు

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మానస

పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ లలితమ్మ, హెల్త్ సూపర్ వైజర్లు నాగేశ్వరావు, బాలకోటయ్య, ఎఎన్‌ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

పైపులైన్ నిర్మాణ పనులు పరిశీలన

చీరాల : పైపు లైన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కరణం బలరాం కష్ణమూర్తి తెలిపారు. చీరాల మున్సిపాలిటీ పరిధిలోని అగ్నిమాపక కేంద్రం కార్యాలయ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద ఉమెన్స్ కాలేజీ ప్రక్క నుంచి వెళుతున్న వాటర్ పైపులైన్, డ్రైన్ అభివద్ధి పనులను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపించేందుకు అధికారులు అందరూ కషి చేయాలన్నారు. ఆ దిశగా నిర్మిస్తున్న పైప్ లైన్ నిర్మాణ పనులు, అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

పైపు లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలరాం

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఐసయ్య, పారిశుధ్య ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, సచివాలయం సెక్రటరీలు పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

రేపల్లె : గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పట్టణ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సిఐ విజయచంద్ర కథనం ప్రకారం.. రేపల్లె పట్టణ పరిధిలోని ఇసుకపల్లికి చెందిన దుగ్గి బాబూరావు గంజాయి విక్రయిస్తుట్లు అందిన సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించి 520 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు బాబూరావును అరెస్టు చేశారు. బాబూరావుపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి నిందితుడికి 15 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు సిఐతెలిపారు. ఈ దాడుల్లో తహశీల్దారు మల్లికార్జున రావు, ఎస్‌ఐ భరత్ కుమార్ పాల్గొన్నారు

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నగరం : మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామ పొలాల్లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైంది. అందిన వివరాల ప్రకారం.. సుమారు 50 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి పొలాల్లో మృతిచెంది ఉన్నాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న ఉల్లిపాలెం విఆర్‌ఒ చిట్టిబాబు ఘటనా స్థలం వద్ద వెళ్లి పరిశీలించాడు. మృతదేహం వద్ద గుళికల ప్యాకెట్, ఖాళీ మద్యం బాటిల్ పడిఉంది. మృతుడు ఆచూకీ కోసం చుట్టుప్రక్కల వారిని విచారించారు. అయినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో విఆర్‌ఒ పోలీసులుకు సమాచారం అందించారు. ఎస్‌ఐ రామకృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

గుండెపోటుతో కార్మికుడు మృతి

పంగులూరు : పంగులూరు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు గుంతోటి ఆదినారాయణ (36) గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందాడు. బుధవారం సాయంత్రం విధులు నిర్వహిస్తున్న సమ యంలో గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. అద్దంకి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు ఆదినారాయణ మృతదేహాన్ని వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కష్ణ చైతన్య, సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ, పంచాయతీ సెక్రటరీ సునీత, సిపిఎం నాయకులు రాయిని వినోద్ బాబు, తలపనేని రామారావు, వైసిపి నాయకులు గుడిపూడి రామారావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు బాచిన కష్ణ చైతన్య ఆర్థిక సాయం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-పొదిలి

మండల పరిధిలోని తలమళ గ్రామం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పొదిలి పట్టణంలోని విశ్వనాధపురం 1వ లైన్‌కు చెందిన దాసు సురేష్ (30) మృతి చెందాడు. మృతుడు బైకుపై వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. దీంతో సురేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటన స్థలాన్ని పొదిలి సిఐ యు.సుధాకర్ రావు, ఎస్‌ఐ మల్లికార్జున పరిశీలించారు. మృతుడు సురేష్‌కు భార్య, రెండు నెలల చిన్నారి, రెండు సంవత్సరాల పాప, మూడు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీకి గురైన పొగాకు స్వాధీనం

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండల పరిధిలోని పసుపుగల్లు ఎస్‌సి కాలనీకి చెందిన వలేటి పేతురు తన పొలంలో వైట్ బర్లీ సాగుచేశాడు. పొగాకును తాళ్లకు రేకలు కట్టి ఆరబెట్టాడు. బుధరాత్రి అర్ధరాత్రి సమయంలో పొదిలి గ్రామానికి చెందిన ఇద్దరు మర్రిపూడి మండలం అగ్రహార గ్రామానికి చెందిన మరో వ్యక్తి 450 తాళ్ల కోసి పొగాకు మూటలు కట్టి ఆటోలో తరలిస్తుండగా ముండ్లమూరు పోలీసులు పులిపాడు వద్ద ఆటోను .స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పొగాకు, ఆటోను పోలీసు స్టేషన్‌కు తరలించారు. చోరీకి గురైన పొగాకు సుమారు రూ. 50 ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

శనగలు కొనుగోలు చేయరూ..?

- పేరుకుపోయిన నిల్వలు
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - పంగులూరు

రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు కేంద్రాల ద్వారా కొంటామని ప్రభుత్వం చెప్పిన మాటలు నీటి మూటలు గానే మిగిలిపోతున్నాయి. రైతులు పండించిన పంటలు ఈ పాటికే ఇళ్లకు చేరాయి. కొనేవారు లేకపోవడంతో రైతులకు ఏమి చేయాలో పాలు పోవడం లేదు. పంటలను అమ్ముకొని అప్పులు తీర్చుకునేందుకు రైతుకు అవకాశం లేకుండా పోతుంది. రైతుల అవసరాలను, అప్పులను గమనించిన ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరలకు అడుగుతున్నారు. తక్కువ ధరలకు అమ్ముకోవడం ఇష్టంలేక పంటలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకుంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన శనగల ధర కొంత ఆశాజనకంగా ఉన్నా, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం పట్ల రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం నుంచి కొనుగోలు మాట ఏప్పుడు వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇప్పట్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే పరిస్థితి లేదని తెలిసి వాపోతున్నారు. బాపట్ల జిల్లాలోని పంగులూరు, అద్దంకి, కొరిశపాడు, యద్దనపూడి, మార్టూరు, పర్చూరు, ఇంకొల్లు, చిన్నగంజాం, మండలాల్లో సుమారు 80 వేల ఎకరాల్లో ఈ ఏడాది శనగ పంటను సాగు చేశారు. ఎకరాకు సరాసరిన ఎనిమిది క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. దీన్ని బట్టి 80 వేల ఎకరాల్లో సుమారు రూ.6.40 లక్షల క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. ఈ పాటికే గత నాలుగు ఏళ్లుగా రైతుల తమ పండించిన శనగలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసి ఉన్నారు. ఇప్పుడు పండించిన శనగలను కోల్డ్ స్టోరేజీల్లో పెట్టేందుకు రైతులు ఆసక్తి చూపటం లేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారులు శనగలు క్వింటా 4,400 అడుగుతున్నారు.

కల్లాల్లోని శనగలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రభుత్వం క్వింటా శనగలకు రూ. 5,335 రూపాయలు ధర ప్రకటించింది. ప్రైవేట్ వ్యాపారులకు శనగలను అమ్ముకుంటే క్వింటాకు 900 రూపాయలు నష్టపోవాల్సి వస్తుంది. ఎకరం సాగు చేసిన రైతు రూ.7,200 రూపాయలు నష్టపోతున్నాడు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం శనగల కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఈ– క్రాప్ నమోదుకు ఈనెల 15 వరకూ గడువు ఉంది. అనంతరం సోషల్ ఆడిట్ జరిపి, తరువాత రైతులు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలి. తరువాతే కొను గోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని చెబుతున్నారు. ఇదంతా జరగాలంటే ఈనెల చివరి వరకూ సమయం పట్టే అవకాశం ఉంది.

శనగల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

తలపనేని రామారావు, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి

ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులు పండించిన శనగలను కొనుగోలు చేయాలి. ఈపాటికి 90 శాతం శనగలు రైతులు ఇళ్లకు చేరాయి. ప్రైవేటు వ్యాపారులు శనగలను తక్కువ ధరకు శనగలు అడుగుతున్నారు. తక్కువ ధరలకు అమ్మడం ఇష్టంలేక రైతులు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకుంటున్నారు. దీంతో వారిపై అద్దె భారం పడుతోంది. అధికారులు మాత్రం రైతులను మభ్య పెట్టేందుకు మోసపూరితమైన మాటలు చెబుతున్నారు. ఈపాటికి జిల్లాలో అనేక చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని చెబుతున్నారు. ఇంత వరకూ జిల్లాలో ఎక్కడా కొనుగోలు కేంద్రం ప్రారంభం కాలేదు. ఈ నెలాఖరు వరకూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కోనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులు పండించిన శనగలను కొనుగోలు చేయాలి.

మహిళలు స్వశక్తితో ఎదగాలి : డిఆర్ఒ

ప్రజాశక్తి-బాపట్ల

ప్రతి మహిళ స్వశక్తితో ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించటానికి ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని బాపట్ల డిఆర్ఒ కె. శివనాగజ్యోతి తెలిపారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వివిధ రంగాలకు మహిళలను గురువారం

మహిళలకు ప్రోత్సాహకాలు అందిస్తున్న డిఆర్ఒ

సన్మానించారు. జిల్లా సచివాలయ సేవకులకు హైజీన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తతం చేయడానికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కవిత, డిటీ శ్రీదేవి, విజయ్ కుమార్, జాగర్లమూడి లక్ష్మీ, విస్తరణ కేంద్రం శిక్షణాది కారులు లలిత, జి.కిజియా, మహిళా పోలీస్ ఎం.నాగజ్యోతి, యోగా శిక్షకురాలు డి.శైలజ, ప్రింటింగ్ ప్రెస్ అధినేత్రి లీలారాణి , రెడ్ క్రాస్ సిబ్బంది నవనీత కష్ణ, గోపీ కష్ణ , రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నారాయణ భట్టు మహిళలు పాల్గొన్నారు.

ఉద్యోగులను రోడ్డుకీడ్చిన వైసిపి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనలక్ష్మి, ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-చీరాల

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించకుండా ఒత్తిళ్లకు గురి చేస్తూ వారిని రోడ్డున పడేసిన ఘనత ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ధనలక్ష్మి ,కె.ఉమామహేశ్వరరావు విమర్శించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులపై ప్రభుత్వ వేధింపులు మానుకోవాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షను విధానాన్ని పునరుద్ధించాలని, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరుతూ స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను తిప్పికొట్టాలన్నారు. గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపై వేధింపులు పాల్పడుతుందని ఆరోపించారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిచడం చేతకాని ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమేనని తెలిపారు. ప్రభుత్వ తీరుపై ఎవరైనా నోరు మెదిపితే వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నట్లు తెలిపారు. నిర్బంధ కాండకు పాల్పడు తుందన్నారు. గతంలో ఎప్పుడూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన ఘటనలు లేవని తెలిపారు. కేలవం చర్చల ద్వారా సమస్యలను పరిష్క రించుకున్నట్లు తెలిపారు. 11వ పిఆర్‌సి ఒప్పందానికి సంబంధించిన ఏరియర్స్ ఇంత వరకూ చెల్లించలేదని తెలిపారు. ఉద్యోగులను వేధిస్తున్న వేధిస్తున్న ప్రభుత్వానికి నూకలు చెల్లుతాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక,శ్రామిక వర్గాల ప్రజా సమస్యలపై శాసనమండలిలో మాట్లాడే పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు వి.నగారాని, సిపిఎం జిల్లా నాయకులు టి.కష్ణ మోహన్, చీరాల కార్యదర్శి ఎన్.బాబూరావు, ఎం.వసంతారావు, పి. కొండయ్య, ఎల్.జయరాజు, డి.నారఫరెడ్డి, రాదా, సత్యమూర్తి, మనోజ్, కిరణ్, ఆర్యా, లక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనలక్ష్మి

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

14 నుంచి నాటిక పోటీలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సమాజంలో సామాజిక బాధ్యతను పెంపొందించాలనే సంకల్పంతో గత 12 సంవత్సరాలుగా కళను ఆయుధంగా చేసుకొని సామాజిక ఇతివత్తాలను ప్రజలకు చేరువచేస్తూ కళా రంగాల ద్వారా సామాజిక మార్పుకోసం శ్రీకారం స్వచ్ఛంద సంస్థ, సామాజిక అభివద్ధి,ప్రపంచ శాంతి కోసం రోటరీ సంస్థ కషి చేస్తున్నట్లు శ్రీకారం రోటరీ కళాపరిషత్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, జాస్తి అనురాధ మోహన్‌రావు తెలిపారు. మార్టూరులోని ఎఫర్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 14 నుంచి 16 వరకూ బాపట్ల జిల్లా మార్టూరు నాగరాజుపల్లి సెంటర్ సమీపంలోని మద్దిసత్యనారాయణ కంపెనీ ఆవరణలో శ్రీకారం రోటరీ కళాపరిషత్ ఆధ్వర్యంలో 13 వ రాష్ట్రస్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల14 న నాటిక పోటీలను రోటరీ 3150 జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. పోటీల అనంతరం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను సన్మానించనున్నట్లు తెలిపారు. సామాజిక ఇతివత్తాలతో మూడు రోజులు జరగనున్న నాటిక పోటీలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు కొర్రపాటి కాజారావు, కుర్రా వెంకటరామయ్య, రోటరీ 23-24 అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, రోటరీ మాజీ అధ్యక్షుడు రావి అంకమ్మ చౌదరి, బసవరాములు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రదర్శించే నాటికలు ఇవే...

శార్వాణి ఫైన్ ఆర్ట్స్ బొరివంక ఆధ్వర్యంలో బిఎంఎస్ పట్నాయక్ దర్శకత్వంలో కెకెఎల్ స్వామి రచించిన కొత్త పరిమళం, శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు ఆధ్వర్యంలో గోపరాజు విజయ్ దర్శకత్వంలో రావి నాగేశ్వరరావు రచించిన ప్రేమతో నాన్న, గంగోత్రి పెదకాకాని వారి ఆధ్వర్యంలో నాయుడు గోపి దర్శకత్వంలో డాక్టర్ సిహెచ్.శ్రీనివాసరావు రచించిన పేగు రాసిన శాసనం, జనచైతన్య ఒంగోలు ఆధ్వర్యంలో వరికూటి శివప్రసాద్ రచించి దర్శకత్వం వహించిన చేతివ్రాత నాటికలు ప్రదర్శించనున్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్‌సిసి విద్యార్థినులు

బాధితులకు ఆర్థిక సాయం

బాపట్ల : ఇంజినీరింగ్ విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కవిత తెలిపారు. ఈనెల 6న నగరం మండలంలో అగ్ని ప్రమాదానికి గురైన బాధిత కుటుంబానికి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థినులు అందించిన ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నగరం మండలం కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన అప్పికట్ల రామకోటయ్య నివాస గహం, పశువుల చావిడి అగ్నిప్రమాదంలో దగ్ధమైనట్లు తెలిపారు. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ఆదుకొనేందుకు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలఎన్‌సిసి విద్యార్థినులు ముందుకొచ్చి. తమ వంతు సాయంగా రూ.10వేల నగదు, మూడు నెల్లకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేసినట్లు ఆమె తెలిపారు. అఈ కార్యక్రమంలో నగరం విఆర్ఒ సుధాకర్, బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల హాస్టల్ వార్డెన్ ప్రత్తిపాటి ప్రేమ్‌చంద్, ఎన్‌సిసి కెప్టెన్ శ్రీదేవి, ఎన్‌సిసి క్యాడెట్లు చందన, కావ్యశ్రీ ,లక్ష్మి ప్రసన్న, జీవనజ్యోతి, లక్ష్మి ,శశికళ, వైష్ణవి పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థుల విజయానికి కృషి

ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విఠపు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

ఈ నెల 13న జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి విజయానికి కషి చేయాలని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. గురువారం త్రిపురాంతకం లోని సిఐటియు కార్యాలయంలో వివిధ ప్రజా సంఘాలు, టీచర్స్ యూనియన్ సంఘాల మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో ప్రజల తరపున మాట్లాడేవారు పిడిఎఫ్ అభ్యర్థులేనని, ఉద్యోగ, కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న పిడిఎఫ్ అభ్యర్థుల విజయం కోసం కార్యకర్తలు అంతా కషి చేయాలని కోరారు. ఉద్యోగుల, ఉపాధ్యాయులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, కార్మిక, కర్షక, మహిళా హక్కుల రక్షణ కోసం పిడిఎఫ్ తరపున గెలిచిన అభ్యర్థులమైన తాము అనేక ఉద్యమాలు పోరాటాలు చేశామని తెలిపారు. రాజకీయాలు స్వార్థపూరితంగా మారిన నేపథ్యంలో నిస్వార్థంగా ప్రజల కోసం సేవచేసేవారు అరుదుగా ఉన్నారని, అటువంటి స్థితిలో పిడిఎఫ్ అభ్యర్థులమైన తాము నిస్వార్థంగా కృషి చేశామన్నారు. ప్రలోభాలకు లోను కాకుండా పిడిఎఫ్ అభ్యర్థుల విజయానికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.

'మన్నం' సేవలు అభినందనీయం

డాక్టర్ జవహర్

కుట్టుమిషన్లు అందజేస్తున్న డాక్టర్ జవహర్

ప్రజాశక్తి-చీమకుర్తి

తండ్రి పేరున గత ఇరవై ఏళ్ళుగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న మన్నం బ్రదర్స్ అభినందనీయులని జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.జవహర్ పేర్కొన్నారు. మన్నం సుబ్బారావు వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక ఎస్కెఆర్ బధిరుల పాఠశాలలో మన్నం సుబ్బారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేవాకార్యక్రమాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. సభకు పాఠశాల కరస్పాండెంట్ ఎస్.అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్కెఆర్ బధిరుల పాఠశాలకు రూ.30 వేల విలువ చేసే హియరింగ్ మిషన్లు అందజేశారు. ఎన్ఎస్పి కాలనీ ప్రభుత్వ పాఠశాలకు వంటపాత్రలు, గ్యాస్‌స్టవ్, మిక్సీ ఇచ్చారు. ఇద్దరు పేదలకు కుట్టుమిషన్లు అందజేశారు. ఓ మహిళకు గ్రైండర్ అందజేశారు. కార్యక్రమంలో మన్నం హరికృష్ణ, ఉపాధ్యాయులు యాకోబు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-కనిగిరి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, బాబురెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కనిగిరి పట్టణంలో బైక్ ర్యాలీని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పిసి.కేశవరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ, పట్టభద్రుల, ప్రజాసమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించి పరిష్కారం కోసం కృషి చేయగలిగిన పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: పిడిఎఫ్ అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, పి.బాబురెడ్డిని గెలిపించాలని వెలిగండ్ల మండల ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. గురువారం వెలిగండ్లలో ఐక్యప్రజావేదిక సంఘాల నాయకుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఆర్.మాలకొండయ్య, కారంపూడి వెంకటనాగరాజు, బాదం వెంకటేశ్వర్లు, నాగం తిరుపతయ్య, కారుమంచి నాగూర్, కారుమంచి కాశిం పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన కమిషనర్

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని 16వ డివిజన్ పరిధిలో ఉన్న పోతురాజుపాలెం సచివాలయాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు గురువారం సందర్శించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. సచివాలయం పరిధిలో జరుగుతున్న వివిధ సర్వేలను వేగవంతం చేయాలని సూచించారు. ఆస్తి పన్ను, నీటి పన్ను బకాయిలను నెలాఖరుకు వసూలు చేయాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలో ప్రతిరోజు మూడు బుట్టల విధానంలో చెత్త సేకరణ చేయాలని, దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట స్థానిక కార్పొరేటర్ శ్రీరామ నాగభూషణం, కార్పొరేషన్ డిఈఈ రఘురాం, ఎంహెచ్ఓ మనోహర్‌రెడ్డి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాధా ఉన్నారు.

పంటలను కోల్పోయినా ఉత్పత్తి తగ్గలేదు

పొగాకు బోర్డు ఆర్ఎం కృష్ణశ్రీ

టంగుటూరు పొగాకు బోర్డు ప్రారంభం సందర్భంగా వేలం నిర్వహిస్తున్న ఇన్‌ఛార్జి ఆర్ఎం కృష్ణశ్రీ

ప్రజాశక్తి-టంగుటూరు

మాండూస్ తుఫానుతో రైతులు సాగు చేస్తున్న పొగాకు పంటలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయినప్పటికీ ఉత్పత్తి ఏ మాత్రం తగ్గలేదని గుంటూరు పొగాకు బోర్డు ఇన్‌ఛార్జి ప్రాంతీయ అధికారి కృష్ణశ్రీ పేర్కొన్నారు. గురువారం స్థానిక కొండపి రోడ్డులోని పొగాకు వేలం కేంద్రంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి.. పొగాకు కొనుగోళ్ళను బోర్డు అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎం కృష్ణశ్రీ మాట్లాడుతూ గత ఏడాది 66 వేల హెక్టార్లలో పొగాకు సాగు కాగా ఈ ఏడాది 80 వేల హెక్టార్లలో రైతులు సాగు చేసినట్లు తెలిపారు. తుపాను వల్ల పంటలు నష్టపోయినప్పటికీ రైతులు ఎంతో కష్టపడి మళ్ళీ కొత్తగా నారు తెచ్చి పొగాకును సాగు చేశారన్నారు. ఈ ప్రాంత రైతులు కొంత శనగ సాగును కూడా తగ్గించి పొగాకును సాగు చేశారని, ఆలస్యంగా సాగయినప్పటికీ పొగాకు నాణ్యత కూడా బాగా వచ్చిందని రైతులు పడిన కష్టానికి ఆమె కితాబునిచ్చారు. గురువారం జరిగిన వేలంలో బోర్డు పరిధిలోని తూమాడు గ్రామానికి చెందిన రైతులు 45 పొగాకు బేళ్లను బోర్డుకి తేగా బేళ్ళన్నింటినీ కిలో 200 రూపాయల ధరకే బయ్యర్లు కొనుగోలు చేయడం గమనార్హం. కార్యక్రమంలో గుంటూరు బోర్డు ఇన్‌ఛార్జి కార్యదర్శి, ఆక్షన్ మేనేజర్ దివి వేణుగోపాల్, టంగుటూరు బోర్డు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు, బోర్డు ఫ్లోర్ కమిటీ రైతు సంఘం అధ్యక్షులు పోతుల నరసింహారావు, రైతు నాయకులు పమిడి వీరరాఘవయ్య, ఐటిసి లీఫ్ మేనేజర్ శివకుమార్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్, బోర్డు సభ్యులు బోడపాటి బ్రహ్మయ్య, ఐటిసితో సహా 8 కంపెనీల ప్రతినిధులు, బోర్డు పరిధిలోని పొగాకు రైతులు పాల్గొన్నారు.

రూ.10 వేల రుణంతో ఎలాంటి ప్రయోజనమూ లేదు..

- ఇవ్వకున్నా బాగుండేది - బోర్డు ప్రారంభంలో అధికారులతో పొగాకు రైతులు

ప్రజాశక్తి-టంగుటూరు

మాండూస్ తుపాను ద్వారా నష్టపోయిన పొగాకు రైతులకు బోర్డు ద్వారా ఇచ్చిన రూ.10 వేల వడ్డీ లేని రుణంతో పొగాకు రైతులకు ఎలాంటి ప్రయోజనమూ లేదని బోర్డు ప్రారంభ సభలో రైతు సంఘం నాయకులు, పలువురు పొగాకు రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం స్థానిక కొండపి రోడ్డులోని పొగాకు బోర్డు ద్వారా పొగాకు కొనుగోళ్లను అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టంగుటూరుకు విచ్చేసిన బోర్డు అధికారులు టంగుటూరు బోర్డు పరిధిలో రూ.10 వేల వడ్డీ లేని రుణంతో 1500 మంది పొగాకు రైతులను ఆదుకున్నామని గొప్పలు చెప్పబోగా రైతులు అడ్డుకొని రూ.10 వేలు ఉచితంగా ఇస్తే బాగుండేదని, లేక అసలు ఇవ్వకపోయినా రైతులు బాధపడేవారు కాదని చెప్పారు. అపరాధ రుసుం పేరుతో రైతుల నుండి వసూలు చేసిన వేల కోట్ల రూపాయలు బోర్డులో ఉన్నప్పటికీ కష్టకాలంలో రైతులను ఆదుకునే ఏ ఒక్క ప్రయత్నమూ బోర్డు అధికారులు చేయలేదని రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

'గర్భధారణ మధుమేహం'పై అవగాహన అవసరం

- **ఈ సమయంలో 15 శాతం మహిళలపై ప్రభావం**
- **రమేష్ హాస్పిటల్స్ ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ రాకేష్**
- **నేడు గర్భధారణ మధుమేహ దినోత్సవం**

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

గర్భం ధరించి ఉన్న మహిళల్లో వచ్చే అనేక రకాల సమస్యల్లో గర్భధారణ మధుమేహం ఒకటని, దీనిపై ప్రతి మహిళా అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ రమేష్ హాస్పిటల్స్ ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ రాకేష్ బొబ్బా అన్నారు. మార్చి 10న జాతీయ గర్భధారణ మధుమేహ దినోత్సవం (జెస్టేషనల్ డయాబెటీస్) సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. గర్భధారణ మదుమేహంపై డాక్టర్ వి.శేషయ్య చేసిన పరిశోధనలకు, అలాగే ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జయంతిని పురస్కరించుకుని జాతీయ గర్భధారణ మధుమేహ దినోత్సవంగా జరుపుతున్నట్లు చెప్పారు. గర్భం ధరించి ఉన్న మహిళల్లో ఎవరైతే రెండో లేదా మూడో ట్రైమిస్టర్‌లో షుగర్ వ్యాధి మొదటిసారిగా నిర్ధారింపబడుతుందో దానిని గర్భధారణ మధుమేహం అంటారని తెలిపారు. గర్భం ధరించి ఉన్న మహిళల్లో వచ్చే అనేక రకాల సమస్యల్లో ఇది ఒకటని చెప్పారు. గర్భధారణ సమయంలో సుమారు 15 శాతం మహిళలపై ఇది ప్రభావం చూపుతుందన్నారు. చాలా సందర్భాల్లో ఈరకమైన మధుమేహం బిడ్డ పుట్టిన తరువాత పోతుందన్నారు. అయితే గర్భధారణ మధుమేహం ఉంటే కొన్నేళ్ల తర్వాత టైప్ -2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. జరాయువు హార్మోన్లు లేదా ప్రెగ్నెన్సీ సమయంలో బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత వంటివి ఇది రావడానికి ప్రథమ కారణాలుగా చెప్పవచ్చని తెలిపారు. దీనిని ఓరల్ గ్లూకోజ్ టోలరెన్స్ టేస్ట్ (ఒజిటిటి) అనే రక్త పరీక్ష ద్వారా సులభంగా గుర్తించవచ్చని తెలిపారు. ముఖ్యంగా గర్భం ధరించి ఉన్న మహిళలు 24 నుండి 26 వారాల మధ్యలో ఈపరీక్షను తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఎవరిలో అయితే ఇది నిర్ధారణ అవుతుందో వారికి మెడికల్ న్యూట్రిషనల్ థెరపీ అంటే వారి శరరీ బరువుకు తగినట్లు రోజుకు అవసరమైన క్యాలరీలను ఇవ్వాలన్నారు. అలాగే అవసరమైన వారిలో మెటార్మిన్ లేదా ఇన్సులిన్ వాడటం ద్వారా షుగర్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవచ్చని తెలిపారు. గర్భధారణ సమయంలో వచ్చే డయాబెటిస్ వల్ల మహిళలు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా పుట్టబోయే శిశువు ఉండాల్సిన దానికంటే అధిక బరువుతో పుట్టడం, పూర్తిగా నెలలు నిండకుండానే ప్రసవించడం, ప్రసవం కష్టం కావడం, పుట్టిన వెంటనే శిశువుల్లో షుగర్ లెవల్స్ తగ్గిపోవం లేదా కాల్షియం లెవెల్స్ తగ్గడం వంటివి చూస్తామన్నారు. ఇది ఉన్నవారు ఇన్సులిన్‌ను వాడటం ఉత్తమమని, మాత్రలు వాడటం మంచిదికాదని అన్నారు. మాత్రలు శిశువుపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కొంతమందిలో మెట్ఫార్మిన్ వంటి బేసిక్ మాత్రలే వాడవచ్చని తెలిపారు. ఎవరిలోనైతే గర్భధారణ సమయంలో షుగర్ వ్యాధి నిర్ధారణ అవుతుందో వారు వెంటనే నిపుణులైన ఎండోక్రైనాలజిస్టు వద్ద చికిత్స తీసుకోవడం ద్వారా తల్లి, పుట్టబోయే శిశువు ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భధారణ సమయంలో షుగర్ వ్యాధి వచ్చిన తల్లికి పుట్టిన పిల్లల్లో ఎక్కువ మంది జీవితాంతం షుగర్ వ్యాధితో లేదా అధిక బరువుతో బాధపడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులు నేర్పించడం ద్వారా, అలాగే శారీరక వ్యాయామం ప్రాముఖ్యత గురించి వివరించడం ద్వారా పుట్టిన పిల్లల్లో మధుమేహం, ఊబకాయం రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-ముండ్లమూరు

పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి.. గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు కోరారు. ముండ్లమూరులో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, అంగన్వాడీ, ఆశా, ఎలక్ట్రిసిటీ, వెలుగు, ఎన్ఆర్ఈజిఎస్ రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర ఉద్యోగులను కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు, సిఐటియు మండల కార్యదర్శి బొడపాటి హనుమంతరావు, రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గాలి వెంకటేశ్వర్లు, పంట ఏడుకొండలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: రాష్ట్రంలో అనేక పోరాటాలు ఉద్యమాలలో ముందుండి నాయకత్వం వహిస్తున్నటువంటి పిడిఎఫ్ అభ్యర్థులను ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డిని, టీచర్స్ ఎమ్మెల్సీ బాబురెడ్డిని గెలిపించాలని బ్యాలెట్ నమూనా కరపత్ర ప్రచారం విస్తతంగా నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు, సంఘం మండల కమిటీ అధ్యక్షులు పోతురాజు మంగయ్య, కెవిపిఎస్ మండల కన్వీనర్ కత్తి ఏబు, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు రమేష్ పాల్గొన్నారు.

టంగుటూరు: పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని సిఐటియు మండల నాయకులు వేశపోగు మోజెస్ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో సమావేశమైన సిఐటియు నాయకులు ఈ మేరకు కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కొల్లాబత్తిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

పామూరు: ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా నాయకులు పి. ప్రభాకర్ కోరారు. గురువారం స్థానిక గ్రామ సచివాలయాలు , బ్యాంకులు తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్, వెలుగు, ఉపాధి హామీ తదితర ప్రభుత్వ కార్యాలయాలు తిరిగి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.మాల్యాద్రి, అల్లాబక్షు పాల్గొనగా.. డివిపాలెం, చెన్నకేశవనగర్, సిఎస్‌పురం బస్టాండ్ సెంటర్‌లలో ఆవాజ్. జెవివి, ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

వ్యకాసం జిల్లా కార్యదర్శి కంకణాల

ప్రచారం చేస్తున్న కంకణాల ఆంజనేయులు

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ బాలమురళీకృష్ణ

నిజాయతీకి నిలువుటద్దం రమణయ్య

మున్సిపల్ ఛైర్మన్ బాలమురళీకృష్ణ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం ప్రాంత మొదటి జర్నలిస్టు, రచయిత, స్వాతంత్ర్యోద్యమంలో తనవంతు కర్తవ్యం నిర్వహించిన మహనీయులు ఒరుగంటి వెంకటరమణయ్యను ప్రతి పాత్రికేయుడూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని మార్కాపురం మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఒరుగంటి వెంకటరమణయ్య వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు డి.మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ మాట్లాడారు. ముందుగా ఒరుగంటి వెంకట రమణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి అన్నపురెడ్డి వీరారెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టి.వి జగన్నాథం, ప్రముఖ న్యాయవాది పునారం సుబ్రమణ్యం, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఎన్.వి.రమణ, ఓవి రమణయ్య కుమారుడు, సీనియర్ పాత్రికేయులు ఓవి మల్లిక్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఎన్.వి.రమణ, ప్రెస్‌క్లబ్ మాజీ సెక్రటరీ జివిఎల్ నరసింహారావు, గౌరవ అధ్యక్షులు కె రామకృష్ణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పల్లా ఓబయ్య, షేక్ అస్లాం బాషా పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-పొదిలి

సమస్యలు పరిష్కరించాలని గురువారం ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పొదిలి తహశీల్దార్, ఎస్‌టిఒలకు గురువారం మెమోరాండం అందజేశారు. తమ సమస్యలను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పొదిలి తాలూకా యూనిట్ అధ్యక్షులు ఏ బాదుల్లా, ప్రధాన కార్యదర్శి షేక్ మదార్‌వలీ పాల్గొన్నారు.

గుండెపోటుతో దస్తావేజు లేఖరి మృతి

ప్రజాశక్తి-పొదిలి

హరిబాబు (ఫైల్)

పొదిలి పట్టణంలో దస్తావేజులేఖరిగా పనిచేస్తున్న కొత్తూరి హరిబాబు(35) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురైన హరిబాబును ఒంగోలుకు తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మేయర్ సుజాత

ఘనంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలులోని ఒయాసిస్ ఫెర్టిలిటీ తొలి వార్షికోత్సవం హాస్పిటల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ ద్వారా గర్భం దాల్చిన జంటలను సత్కరించేందుకు సామూహిక సీమంతం చేశారు. ఈ సందర్భంగా మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి పది జంటలలో కనీసం మూడు జంటలు సంతానం లేమితో బాధపడుతున్నారని తెలిపారు. సంతాన సాఫల్య సంరక్షణ రంగంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మరియు పద్ధతులు అలాంటి జంటలు తల్లిదండ్రులు కావాలనే వారి కలను నెరవేర్చడానికి సహాయపడుతున్నాయన్నారు. అనంతరం డాక్టర్ దీపికా బొప్పన, రిమ్స్ గైనకాలజీ హెచ్ఒడి డాక్టర్ శ్రీదేవి, రిమ్స్ గైనకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, కార్పొరేటర్ తాడి కష్ణలత మాట్లాడారు.

పొలాల్లోని కుంటలను అభివృద్ధి చేయాలి: పీడీ

ప్రజాశక్తి-మర్రిపూడి

పంట పొలాల్లోని కుంటలను గుర్తించి.. ఉపాధి కూలీల ద్వారా అభివృద్ధి చేయాలని డూమా పీడీ శీనారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిమట గ్రామ పరిధిలోని నంద్యాలవారికుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మండలంలోని గుండ్లసముద్రం గ్రామంలోని వాటర్‌షెడ్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన వెంట ఎపిఒ వెంకట్రావు, ఇసి బాసారసుల్లా, టిఎలు, ఎఫ్ ఉన్నారు.

బెల్టుషాపులు మూయించండి.!

- మండల సమావేశంలో మొరపెట్టుకున్న అధికార పార్టీ ఎంపిటిసి
- వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన ఎంపిపి

మాట్లాడుతున్న ఎంపిపి రామన మహాలక్ష్మి

ప్రజాశక్తి-వెలిగండ్ల

'గుడిపాటిపల్లి గ్రామంలో విచ్చలవిడిగా బెల్టుషాపులు నిర్వహిస్తుండటంతో ప్రజలు, మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. కుటుంబాల్లో భార్యభర్తలకు గొడవలు జరుగుతున్నాయి.. ఉదయం ఆరు గంటల నుండే మా గ్రామంలో మద్యం అమ్ముతున్నారు.. వెంటనే బెల్టుషాపులను మూయించండి' అని గుడిపాటిపల్లి ఎంపిటిసి పాపాబత్తిన నాగేశ్వరరావు మొరపెట్టుకున్నారు. వెంటనే ఎంపిపి రామన మహాలక్ష్మీ బెల్టుషాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రామన మహాలక్ష్మీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్, గుడిపాటిపల్లి సర్పంచి రిబ్కా వెంకటరత్నం మాట్లాడుతూ విద్యుత్ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నీటి సరఫరా చేసే ఓవహర్‌హెడ్‌ట్యాంక్ విద్యుత్ కనెక్షన్లను తొలగించడంతో రెండు రోజుల పాటు నీటికి ప్రజలు అల్లాడిపోయారని, ఈ విషయాన్ని విద్యుత్ ఏడీని అడుగగా మీరు ధర్నా చేయాలని అన్నారని సభ దృష్టికి తెచ్చారు. అధికార పార్టీ సర్పంచులైయుండి తాము ధర్నా చేయాలా, తామంటే విద్యుత్ అధికారులు, సచివాలయంలో పని చేసే జెఎల్ఎంలకు లెక్కలేకుండా పోయిందన్నారు. వెంటనే ఎంపిపి రామనమహాలక్ష్మీ జోక్యం చేసుకొని సచివాలయ సిబ్బంది సర్పంచులు, ఎంపిటిసిలకు తగిన గౌరవం ఇవ్వాలన్నారు. ప్రతి సచివాలయంలో కంప్యూటర్ రిజిస్టర్లు తప్పకుండా పెట్టాలన్నారు. ప్రజాప్రతినిధుల మాటలు వినని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడిపాటిపల్లి పంచాయతీలో మెయిన్ లైన్ తీగలు కిందకు వేలాడుతున్నాయని, బస్సులు వచ్చే సమయంలో తగిలి ప్రమాదం జరిగే అవకాశం ఉందని సర్పంచి రిబ్కా వెంకటరత్నం సభ దృష్టికి తెచ్చారు. ఎంపిడిఒ తాతపూడి సుకుమార్ మాట్లాడుతూ ఎంపిడిఓకు, పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు తెలియకుండా విద్యుత్ కనెక్షన్లు ఎందుకు తొలగిస్తున్నారన్నారు. ముందస్తు సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ కూడా వేయడం లేదన్నారు. కస్తూరిభా పాఠశాలలో అన్ని వసతులతో కూడిన విద్యను ప్రభుత్వం అందిస్తుందని, ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్‌మీడియట్ విద్య కూడా అందుబాటులో ఉందన్నారు. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో 10వ తరగతి పూర్తి చేసిన బాలికలను కస్తూరిభా పాఠశాలలో చేర్పించేలా చైతన్యపరచాలన్నారు. మండలంలో ఇటీవల కురిసిన తుఫానుకు మినుము, అలసంద, వరి పంటలను కోల్పోయిన 2927 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.2,24,77,000 నష్టపరిహారం ఇచ్చినట్లు తెలిపారు. 21 పంచాయతీలలో డిజిటల్ లైబ్రరీలు మంజూరు అయ్యాయని, 14 పంచాయతీలలో స్థల సేకరణ జరిగిందని, 7 పంచాయితీలలో స్థల సేకరణ చేస్తున్నట్లు ఎవో రంగక్రిష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ. దాస్‌ప్రసాద్, ఎంపిడిఓ తాతపూడి సుకుమార్, పిఆర్ ఎఇ బ్రహ్మయ్య, వైస్ ఎంపిపి వై.భారతి, సింగిల్‌విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, ఎఓ రంగక్రిష్ణ, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ సూర్య'లో ఉచితంగా వైద్యసేవలు

ప్రజాశక్తి-ఒంగోలు

ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా శ్రీ సూర్య సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ నవీన్‌రెడ్డి ఆవుల గురువారం ఉచితంగా ఓపీ సేవలందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

21న ఆశావర్కర్ల ధర్నా

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఈ నెల 21న నిర్వహించనున్న ధర్నా చేస్తున్నట్లు హనుమంతునిపాడు వైద్యాధికారి డాక్టర్ ప్రతాపరెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి, చాముండేశ్వరి, ఎలిజిబెత్ రాణి, గురవమ్మ పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలంలోని నందనవనం గ్రామ హైస్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా విధానంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులను మండల అభివృద్ధి అధికారి జీవీ కష్టారావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు పనులు పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న డాక్టర్ మానస

వైద్యఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మద్దిపాడు

దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ సొసైటీ, ఒంగోలులోని విజయశ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మద్దిపాడులో ఇద్దరికి వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఓ ఆశావర్కర్‌కు, అంధురాలైన ఆశావర్కర్ కుమార్తెకు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.పది వేలను మద్దిపాడు పిహెచ్‌సి డాక్టర్ పి.మానస అందజేశారు.

మంజూరు పత్రాన్ని ప్రదర్శిస్తున్న మద్దిశెట్టి శ్రీధర్

'పేస్'కు ఈసీఈ కేంద్రం మంజూరు..

కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగానికి జెఎన్‌టియూకే పరిశోధన కేంద్రం మంజూరు చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. గురువారం స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధ్యాపకులు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు దోహదపడాలని, అందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కళాశాల ఈసీఈ విభాగంలో ఏర్పాటు చేసినట్లు మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీవీకే మూర్తి, ఈసీఈ విభాగాధిపతి ఎం.రాజశేఖర్, ఆర్ఎండి హెడ్ అనిల్ కుమార్, దారా సురేష్ పాల్గొన్నారు.

పొగాకుకు సరాసరి రూ.20 వేలివ్వాలి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పొగాకు వేలం కేంద్రంలో గురువారం వేలం ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఏపీ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి తిప్పారెడ్డి వేలం కేంద్రాన్ని సందర్శించి.. బోర్డు అధికారులతో మాట్లాడారు. క్వింటా పొగాకుకు రూ.20 వేలు రైతులకు ఇవ్వాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం నాయకులు కుందురు రవీంద్ర, ఎన్.మాలకొండయ్య, వెంకటేశ్వర రెడ్డి, నాగేశ్వరరావు, పోలిరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వ్యతిరేక గ్రూపు నాయకుల సమావేశం

మద్దిపాడు : సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు వ్యతిరేక గ్రూపు నాయకులు ఎంపిపి కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న నాయకులను ఎమ్మెల్యే దూరంగా పెడుతున్నట్లు తెలిపారు. టిడిపి వారితో సన్నిహితంగా ఉంటూ వారికి పదవులు కట్టబెట్టేందుకు సిఫార్సు చేస్తున్నట్లు ఆరోపించారు. ఎమ్మెల్యే తీరు గురించి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ఇనమనమెళ్లూరు ఎంపిటిసి వాకా కోటిరెడ్డి, ఎంపిపి వాకా అరుణ, జడ్పిటిసి తేళ్ల భాగ్య లక్ష్మి, నాయకులు కోటిరెడ్డి, వైస్ ఎంపిపి వెంకట్రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సుబ్బా రెడ్డి, అన్నంగి సర్పంచి పల్లకి లోకేశ్వరి, ఎంపిటిసి సుజాత పాల్గొన్నారు.

'పశు విజ్ఞాన బడి'

నగరం : మండల పరిధిలోని కొలగానివారిపాలెంలో పశువిజ్ఞానబడి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశు సంవర్ధశాఖ అధికారి డాక్టర్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ లేగ దూడల పెంపకంలో మెళకువలు, ఏడాది ఒక దూడ పథకం, సంపూర్ణ మిశ్రమ దాణా, సంచార పశుఆరోగ్యసేవ, గురించి పశుపోషకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశుగణన వ్యవస్థాపకత యాజమాన్య సంస్థ సంయుక్త సంచాలకులు డాక్టర్ పి.రమణయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం. హనుమంతరావు ,నగరం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎం. నాగేశ్వరరావు, మండల పశువైద్యాధికారి డాక్టర్ కరిముల్లా, మాజీ సర్పంచి కొలగాని శ్రీనివాసరావు, పశుసంవర్ధకశాఖ సహాయకురాలు నాగిశెట్టి నమ్రత, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నీరు అడిగితే రైతులపై కేసులా?

అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- అద్దంకి

పంటలను కాపాడుకొనేందుకు నీరు అడిగిన రైతులపై కేసులు నమోదు చేస్తామని చెప్పడం వైసిపి ప్రభుత్వ అహంకార ధోరణికి నిదర్శమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కొరిశపాడు మండలం రాచపూడి గ్రామంలో గురువారం నిర్వహించిన ఓ కార్యక్రమానికి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు ఎమ్మెల్యేను కలిసి పంటలు చివరి దశలో ఉన్నాయని,ఈ సమయంలో ఆరుతడులకు నీరందకపోతే కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఈ విషయం గురించి అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని తెలిపారు. చేసేది లేక రైతులందరూ కలిసి నీరు ఇవ్వాలని రాస్తారోకో నిర్వహించినట్లు తెలిపారు. అయితే పోలీసులు తమపై కేసు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల ఏం నేరం చేశారని రాష్ట్ర ప్రభుత్వం వారిపై కేసులు పెట్టేందుకు పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొలాలకు నీరు అందించి పంటలను కాపాడమని అడగటమే అన్నదాతలు చేసిన నేరమా అని ప్రశ్నించారు? అని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రకతి వైపరీత్యాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. రైతు భరోసా కేంద్రాల వల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అధికారుల సమన్వయ లేమి కారణంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా కొరిశపాడు,నాగులుప్పలపాడు మండలాల రైతులకు సక్రమంగా నీరు అందడం లేదని తెలిపారు. దీంతో మిర్చి, మొక్కజొన్న,పొగాకు రైతులు నష్టాల్లో కూరుకుపోయే పరిస్థితి వచ్చిందన్నారు.కష్టపడి పండించిన పంట కళ్ళముందే బీటలువారిన నేల నీటికోసం నోళ్ళు తెరుస్తుంటే ప్రాజెక్టు అధికారులు కిమ్మనకుండా ఉండటమే కాక రైతులపై కేసులు పెట్టడం దారుణమన్నారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న రైతులను ఆదుకోకుండా వారిపై వేధింపులకు దిగడం

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు సమస్య వివరిస్తున్న రైతులు

ప్రభుత్వ అహంకార ధోరణికి పరాకాష్ట అని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆరుతడి పంటలకు సరిపడా నీటిని అందించి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులు నోటీసులు పంపుతామని ఇబ్బందులకు గురిచేస్తున్న పోలీసుఅధికారులు తమ తీరును మార్చుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

మేదరమెట్ల : కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామానికి చెందిన అప్పికట్ల కోటేశ్వరరావు భార్య కుమారి ఇటీవల మృతిచెందింది. అందులో భాగంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బుధవారం కోటేశ్వరావు గృహానికి వెళ్లి పరామర్శించారు. కుమారి మతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం మేదరమెట్ల గ్రామానికి చెందిన రేగుల వెంకట్రావు తండ్రి రేగుల సుబ్బారావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కొరిశపాడు మండలం రాచపూడి గ్రామంలో రావి కోటేశ్వరరావు భార్య రావి ధనలక్ష్మి దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. అదేవిధంగా పర్చూరు మండలం తన్నీరు వారిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే మిత్రుడు తన్నీరు వేణు మాతమూర్తి హనుమాయమ్మ దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న తహాశీల్దారు

గృహ నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి- బల్లికురవ రూరల్

జగనన్న కాలనీ లే అవుట్ల లబ్ధిదారులు గృహ నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని తహశీల్దారు సీతార్నతం తెలిపారు. మండల పరిధిలోని కొప్పెరపాడు గ్రామంలోని జగనన్న కాలనీ లేఅవుట్లను గురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ లబ్ధిదారులు గృహ నిర్మాణాలను ఉగాది నాటి పూర్తి చేసి గహప్రవేశాలు చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ ఎర్రగడ్డ శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రెటరీ అనిల్ కుమార్, సచివాలయం సిబ్బంది, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు. **పంగులూరు** : ఉగాది నాటికి జగనన్న కాలనీల్లో గృహ ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఎ పీడీ బి. అర్జున్‌రావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గృహ నిర్మాణాలపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మండలంలో లింటెల్ లెవెల్, రూఫ్ లెవెల్, రూఫ్ క్యాస్ట్ లెవెల్లో ఉన్న 75 గహాలను ఉగాది నాటికి పూర్తి చేయించి గహప్రవేశాలు జరిగేలా చూడాలని సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రమణమూర్తి, తహశీల్దారు ఐ. పద్మావతి, ఎపిఎం జ్యోతి ప్రసాద్, సిసి దాసు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

ఈనెల 13న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను డిఎస్‌పి శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ పోలింగ్ ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ జరుగుతుందన్నారు. ఓటు హక్కు విని యోగించుకొనేవారు ప్రభుత్వం జారీ చేసిన ఓటరు స్లిప్పుతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదో ఒక గుర్తింపు కార్డును తమ వెంట తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రాలవద్ద ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఫిరోజ్, ఎస్ఐ వేమన, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-తర్లుపాడు

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, నాబార్డ్ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. తర్లుపాడు గ్రామంలోని రామాలయం మరియు నాగేళ్ల మడుపు గ్రామంలోని రామాలయం వద్ద ఈ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యాజిక్ షో, కళాజాత ప్రదర్శన ద్వారా బ్యాంక్ కార్యకలాపాలు, బ్యాంకు అందిస్తున్న వివిధ డిపాజిట్ పథకాలు, రుణ సౌకర్యాలు, డిజిటల్ సౌకర్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకు వద్దకు రాకుండానే ఆన్‌లైన్‌లో బ్యాంకు ఖాతా ప్రారంభిండం, ఎటిఎం కార్డు పొందుటకు, ఫిక్స్‌డ్ డిపాజిట్, ఎపిజిపి డిజి ఖాతా సౌకర్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రామకష్ణారావు, అసిస్టెంట్ మేనేజర్ కుమారి, హెప్సీబా, క్యాషియర్ అనూష, బిజినెస్ కరస్పాండెంట్ బొప్పరాజు శ్రీనివాసులు, సిబ్బంది పొదిలి వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కుట్రలను తిప్పికొట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి -అద్దంకి

విద్యావంతుల ద్వారా జరగాల్సిన శాసన మండలి ఎన్నికలను అధికారాన్ని అడ్డుపెట్టుకొని అనైతిక పద్ధతులతో వైసిపి గెలవాలని విశ్వప్రయత్నాలు చేస్తుందని ఇది విద్యావంతులను పక్కదారి పట్టించడమేనని సిపిఎం అద్దంకి మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు తెలిపారు. అద్దంకిలోని ప్రయివేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులకు వైసిపి నాయకులు ఒక్కొక్కరికీ రూ.5 వేల చొప్పున ఇచ్చి వైసిపి అభ్యర్థులకు ఓటు వేయాలని వత్తిడి చేస్తున్నట్లు పలువురు ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు నైతికంగా చెడిపోని వ్యవస్థ విద్యావ్యవస్థ మాత్రమేనని, దాన్ని కూడా నాశనం చేసేందుకు అధికార పార్టీ కంకణం కట్టుకుందని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలను చూస్తే పరిస్థితి అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యావంతులు తగిన బుద్ధి చెబుతారని బయపడి అనర్హులకు ఓటు హక్కు కల్పించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని ప్రతి మండలంలో దొంగ ఓట్లు చేర్పించినట్లు తెలిపారు. ఈ విధానాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన అధికారులను బదిలీ చేస్తామని బెదిరింపులకు గురిచేసినట్లు తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకొని సచివాలయాలకు ఓటర్లను పిలిపించి ఓటు వైసిపి అభ్యర్థికి వేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెలిపారు. విద్యావంతులైన మేధావులు ఈ నెల 13న నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ ద్వారా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, రైతు, వ్యవసాయ కార్మికులు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపును ఎవరూ అడ్డుకోలేరని తెలిపారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి- బల్లికురవ రూరల్

మండల పరిధిలోని కొప్పరపాడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు ఎన్నారై మద్దుకూరి సతీష్.రేష్మ దంపతులు రూ.30 వేల విలువైన ప్రింటర్‌ను గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు రూ.10 వేల విలువైన బహుమతులు, రూ.10 వేల విలువైన దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మన్ దమ్ము అంజయ్య మాట్లాడుతూ సొంత గ్రామంలో బడి కోసం ఎన్నారై సతీష్. రేష్మ దంపతులు తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినంద నీయమని తెలిపారు. గత మూడేళ్లుగా పాఠశాల అభివృద్ధి కోసం సుమారు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఇటి విష్ణు ప్రసాద్, హరిబాబు, అరుణ కుమారి, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడ దుస్తులు అందజేస్తున్న దాత

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-వెలిగండ్ల

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజా వేదిక సంఘాల నాయకులు కోరారు. పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మిగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.బాబురెడ్డిని గెలిపించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాసమస్యలు, ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తూ ఉద్యమాల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేసేది పిడిఎఫ్ అభ్యర్థులనేనని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు ఆర్.మాలకొండయ్య, కారంపూడి వెంకటనాగరాజు, బాదం వెంకటేశ్వర్లు, నాగం తిరుపతయ్య, కారుమంచి నాగూర్, కారుమంచి కాశిం తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రైతులు అధిక దిగుబడి సాధించాలి

ప్రజాశక్తి-దర్శి

రైతులు వరి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని డిఆర్ ఎడిఎ ప్రభాకర్, దర్శి ఎడిఎ నిర్మల తెలిపారు. మండల పరిధిలోని బొట్లపాలెం గ్రామంలో వరిలో మేలైన యాజమాన్య పద్ధతులపై పొలంబడి కార్యక్రమం ఎఒ బాలక్రిష్ణనాయక్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎలు మాట్లాడుతూ వరిలో చీడపీడలు, సస్యరక్షణ, ఎరువులను వినియోగించే విధానాలు గురించి వివరించారు. అనంతరం రైతులకు గ్రూప్ డైనామిత్ పెన్ ఇన్ ది బాటిల్ ఆట నిర్వహించి సంకల్ప బలాన్ని సామూహికంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

వైసిపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి

ఆగడాలు అరికట్టాలి: సిపిఎం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తూర్పు, రాయలసీయ శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యాయ స్థానానికి పోటీ చేస్తున్న అధికార పార్టీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర రెడ్డి ఆగడాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కమిటీ కోరింది. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొండారెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ చంద్రశేఖరరెడ్డి నెల్లూరులో కృష్ణచైతన్య విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందిని, ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న పిఆర్‌డీలను తన ఎన్నికల ప్రచారకులుగా వినియోగిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థల వద్దకు వెళ్లి అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరిస్తున్నారని వివరించారు. పలు సంస్థల్లో పనిచేస్తున్న వారిని మభ్యపెడుతున్నారని, ప్రలోభాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి విధానాలు విద్యాసంస్థల స్థాపనకు విరుద్ధమని, అధికార దుర్వినియోగానికి నిదర్శనమని పేర్కొన్నారు. జిల్లా అధికారులు జోక్యం చేసుకొని ఇలాంటి చర్యలు నివారించాలని కోరారు. కృష్ణ చైతన్య విద్యాసంస్థల సిబ్బంది పేరుతో ప్రకాశం జిల్లాలో పర్యటిస్తున్న సిబ్బందిలో ఇతర జిల్లాలకు సంబంధించిన వారిని ఈ జిల్లాలో తిరగకుండా నిరోధించాలని కోరారు. ఒంగోలు నగరంలోని మాంటిస్సోరి, శ్రీరామ్ విద్యాసంస్థల నిర్వాహకులు అధికార పార్టీ ఉపాధ్యాయ అభ్యర్థికి మద్దతుగా వ్యవహరించాలని అనేక విద్యాసంస్థల మీద ఒత్తిడి తెస్తున్నారని, పవిత్రమైన విద్యారంగంలో ఈ తరహా వ్యవహారాలు సరైనవి కావని హితవు పలికారు. వైఎస్‌ఆర్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షునికి సంబంధించి శింగరాయకొండ మండలం మూలగుంట పాడులో అమృత విద్యాసంస్థలు, ఉలవపాడులో శ్రీసాయి విద్యాలయం ఉన్నాయని, ఈ విద్యాసంస్థల్లో పనిచేస్తున్నట్లుగా తప్పుడు సర్వీసు సర్టిఫికెట్లు సృష్టించి వివిధ మండలాల్లో ఉంటున్న అనేక మందికి బోగస్ ఉపాధ్యాయ, అధ్యాపక ఓట్లు చేర్చారని తెలిపారు. తక్షణమే వాటిని తొలగించాలని, తప్పుడు వ్యవహారానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ రహితంగా జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల ప్రక్రియను భ్రష్టు పట్టించే అధికార పార్టీ చర్యలను నిలువరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రశాంత వాతావరణంలో

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

శాసనమండలి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.విజయ కృష్ణన్ కోరారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి రాజకీయ పార్టీలు వ్యవహరించాల్సి వుందని కలెక్టర్ తెలిపారు. బి.ఎల్.ఓ.ల ద్వారానే ఓటర్ల స్లిప్పులను ఓటర్లకు అందజేస్తున్నామన్నారు. చీరాల నియోజకవర్గంలో బోగస్ ఓట్లు తొలగించాలని కోరుతూ సి.పి.ఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సి.పి.ఐ. కార్యదర్శి పి.శింగరకొండ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో డి.ఆర్.ఓ. కె.లక్ష్మీశివజ్యోతి, చీరాల ఆర్.డి.ఓ. పి. సరోజిని పాల్గొన్నారు.

రాజకీయాలకు వన్నె తెచ్చిన 'నాగార్జునరెడ్డి'

జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-బేస్తవారిపేట

ఎడ్ల పందేలను ప్రారంభిస్తున్న వెంకాయమ్మ

ప్రకాశం జిల్లాలో తనదైనశైలిలో రాజకీయాలకు వన్నె తెచ్చిన వ్యక్తి కీర్తిశేషులు కందుల నాగార్జునరెడ్డి అని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. గురువారం కంభం మాజీ శాసనసభ్యులు కందుల నాగార్జున రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా బేస్తవారిపేట ఆర్యే నగర్ జంక్షన్ లో జరిగిన కార్యక్రమంలో నాగార్జునరెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాల వేసి.. నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో వెంకాయమ్మ మాట్లాడుతూ తన భర్త సుబ్బారెడ్డికి, కందుల నాగార్జునరెడ్డికి మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయన్నారు. గౌతమ్ నాగిరెడ్డి తన కుమారుడితో సమానమని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో కందుల నాగార్జునరెడ్డి తనకంటూ ఒక ప్రత్యేకత పొందారన్నారు. పూర్వపు ప్రకాశం జిల్లాలో కందుల మార్కు రాజకీయం నడిపిన ఘనత నాగార్జునరెడ్డికి దక్కుతుందన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ నిస్వార్థ రాజకీయాలలో ప్రకాశం జిల్లాలో కందుల నాగార్జునరెడ్డి కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆయన ముక్కుసూటిగా మాట్లాడేవారని, ఎంతటి సమస్యలనైనా అవలీలగా పరిష్కరించే దిట్ట నాగార్జునరెడ్డి అని అన్నారు. అనంతరం జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను జడ్పి ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా 4000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, బి.వెంకట్‌రాజు, కందుల నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

బోగస్ ఓట్లపై కదులుతున్న డొంక

- విచారణ చేస్తున్న జిల్లా అధికారులు
- తలలు పట్టుకుంటున్న మండల అధికారులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బోగస్ ఓట్లపై డొంక కదులుతోంది. వైసీపీ నేత కళాశాలపై విచారణ మొదలైంది. ప్రజాశక్తిలో వచ్చిన 'ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో బోగస్ ఓట్లు' కథనంపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది. శింగరాయకొండ అధికారులకు ఫోన్ చేసి.. ఓటర్ల అప్లికేషన్ తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి అధికారులకు పిలుపు వచ్చింది. దీంతో అప్పుడు ఓటర్లకు సంబంధించి చూస్తున్న తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది గురువారం నాడు అప్పుడు వచ్చిన అప్లికేషన్ల వివరాలను బయటకు తీస్తున్నారు. వైసీపీ నేతకు చెందిన ఈ కళాశాలలో కేవలం పది మంది మాత్రమే పనిచేస్తున్నారని తేల్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడ కళాశాలలో పనిచేస్తున్నట్లు ఓటర్లుగా చేర్చారు. కళాశాల రికార్డులను అధికారులు పరిశీలించి. పూర్తిస్థాయిలో నివేదికను తీసుకుంటున్నారు. శింగరాయకొండ, ఉలవపాడు ప్రాంతాల్లో ఉన్న ఈ వైసీపీ నేతకు చెందిన విద్యాసంస్థల్లో ఓటర్లను చేర్చడం చర్చగా మారింది. జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో నివేదికను తయారు చేయమని సూచించడంతో అధికార యంత్రాంగం మొత్తం ఆ పనిలో నిమగ్నమయ్యారు. మండల స్థాయి అధికారులు వైసీపీ నేతల ఒత్తిడికి తలొగ్గి చేర్పులు, మార్పులు చేస్తారా..? లేదా వాస్తవ నివేదికను జిల్లా యంత్రాంగానికి అందజేస్తారా? అనేది చర్చగా మారింది. కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల సంఖ్య మాత్రం పదిమంది ఉండగా.. ఓటర్ల జాబితాలో మాత్రం 40 మంది కళాశాలలో పనిచేస్తున్నట్టు చూపించడంపై చర్చ సాగుతోంది. అప్లికేషన్లలో ఉన్నతాధికారుల సంతకాలు సైతం ఫోర్జరీ చేశారన్న ఆరోపణ కూడా ఇక్కడ బాగా వినిపిస్తోంది. ఉన్నత స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపడితే ఇంకా ఎన్నెన్నో ఆసక్తికరమైన అంశాలు బయటికి వస్తాయని చెబుతున్నారు.

గుర్తింపు పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

ప్రథమ స్థానంలో 'సాయివిష్ణు విల్లాస్'

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ప్రకాశం జిల్లాలోనే అధునాతన పద్ధతుల్లో నాగులుప్పలపాడు మండలం, చదలవాడలో నిర్మిస్తున్న సాయివిష్ణు విల్లాస్ ప్రథమ స్థానంలో నిలిచిందని స్టేట్ బ్యాంక్ డిజిఎం దినేష్ గులాటి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ విధానాలను సందర్శించామన్నారు. చతుర్వాటిక ప్రాజెక్టును స్టేట్ బ్యాంకు ఇండియా అప్రూవ్డ్ విల్లా ప్రాజెక్టుగా గుర్తించడం జరిగిందన్నారు. తద్వారా విల్లాస్‌కు తగ్గట్టుగా రుణం మంజూరు చేస్తామన్నారు. అందుకు సంబందించిన గుర్తింపు పత్రాలను గురువారం అందజేశారు. సాయి విష్ణు విల్లాస్ అధినేత కంది రవిశంకర్ మాట్లాడుతూ నాణ్యతప్రమాణాలలో రాజీపడకుండా నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. తొలుత 150 విల్లాస్ నిర్మాణాలను 80 శాతం పూర్తి చేశామన్నారు. చక్కటి వాతావరణంలో తమ నిర్మాణాలను చూసి కొల్లా మధు తొలుత రెండు విల్లాస్ తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు ఇండియా ఆర్ఎం శ్రీకాంత్, ఏజిఎం కళ్యాణ్, విల్లాస్ డైరెక్టర్లు సాయి, విష్ణుమోహన్, విజయ సాయి పాల్గొన్నారు.

బిజెపి కార్యాలయం కోసం

దళితుల భూమి లాక్కోవటం సిగ్గుచేటు

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్రా మాల్యాద్రి

ప్రజాశక్తి-కనిగిరి

మాట్లాడుతున్న అండ్రా మాల్యాద్రి

బిజెపి రాష్ట్ర కార్యాలయం కోసం గుంటూరు జిల్లా, కాకానిలో దళిత రైతు జి.వరప్రసాద్ భూమిని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, అతని అనుచరులు బలవంతంగా లాక్కోవటం సిగ్గుచేటని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్రా మాల్యాద్రి పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, అతని అనుచరులను అరెస్ట్‌చేసి చర్యలు చేపట్టకపోతే రాష్ట్రవ్యాపంగా ఆందోళన చేస్తామన్నారు. దళితులపై జరిగే దాడులను నివారించటంలో చట్టాలను అమలుచేయటం లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. దళితుల ముఖ్య సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14న చేపట్టే దేశవ్యాప్త కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ నెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో ఏపి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లూ చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.విజయకష్ణన్ తెలిపారు. శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని చెప్పారు. ఓటు వేయడానికి వెళ్లే ఓటర్లు తమ గుర్తింపుకార్డులు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలన్నారు. చిత్తూరు-నెల్లూరు-ప్రకాశం గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి 22 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారన్నారు. బాపట్ల జిల్లాలోని 13 మండలాలలో 26,390 మంది గ్రాడ్యుయేట్ ఓటర్ల కోసం 27 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎనిమిది మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా బాపట్లలో 1,789 మంది ఓటర్లు ఉన్నారని, వీరి కోసం 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. అభ్యర్థుల ప్రచారం 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు ముగుస్తుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటు ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు అనుమతి ఉందన్నారు.

శాసనమండలి ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి 400 మంది ఉద్యోగులను నియమించామని కలెక్టర్ తెలిపారు. బందోబస్తు కోసం 600 మంది పోలీస్ సిబ్బందిని నియమించామన్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ పరిశీలించడానికి మైక్రో అబ్జర్వర్లను నియమించామన్నారు. 13 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఆరు స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బందాలు పనిచేస్తున్నాయన్నారు. ఈ నెల 12వ తేదీన ఎన్నికల సామగ్రి పంపిణీ చేస్తామన్నారు. విధుల్లో ఉండే పోలీసులు ఓటు హక్కు వినియోగించుకునేలా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పిస్తామన్నారు. ఎన్నికల రోజు మద్యం దుకాణాలు మూసివేస్తామన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరపడానికి పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్‌పి వకుల్‌జిందాల్ తెలిపారు. 13 స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పనిచేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో అదనపు ఎస్పీ మహేష్ పాల్గొన్నారు.